ఆర్థిక బకాయిల కోసం యుటిఎఫ్ దశలవారీ ఆందోళన

ఏలూరు:ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, పిఆర్‌సిడిఎ ఎరియర్స్, సరెండర్ లీవులు తదితర ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన డిఆర్ఒకు వినతిని అందించినట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫాఆలీ, ప్రధానకార్యదర్శి రవికుమార్ తలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీన జీతాల సాధనకు యుటిఎఫ్ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, జిల్లా కలెక్టర్లకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఒకు ప్రాతినిధ్యం చేశామన్నారు. అలాగే ఈనెల 19 నుండి 21వ తేదీ వరకూ ఎంఎల్ఎలకు, మంత్రులకు విజ్ఞాపన పత్రాలిస్తామన్నారు. 27వ తేదీన తాలూక, డివిజన్ కేంద్రాల్లో ఆరు గంటల ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల మూడో తేదీన జిల్లా కేంద్రంలో 12 గంటల ధర్నా, 7, 8 తేదీల్లో రాష్ట్ర కేంద్రంలో 36 గంటల ధర్నా చేస్తామని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మా గోడు పట్టదా..!

ఏడో రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ధర్నా

జిల్లావ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలి : అంగన్‌వాడీల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబీరాణి

ప్రజాశక్తి - యాంత్రాంగం

అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అనేక రూపాల్లో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. ఏడు రోజులుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. వారిపట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోంది. సమ్మెను విరమింపజేసే ప్రయత్నాలేవీ చేయకుండా... అంగన్‌వాడీ కేంద్రాలను ఇతరులతో తెరిపించేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు. ఈ క్రమంలో జిల్లాలో పలుచోట్ల కేంద్రాల తాళాలను అధికారులతో పగులకొట్టించింది. అర్ధరాత్రి సమయాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అంగన్‌వాడీలు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. జిల్లాలో సమ్మె ఏడో రోజు సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ధర్నా చేపట్టారు. విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్:ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకూ ప్రతీఅంగన్‌వాడి కార్యకర్త అలుపెరగని పోరాటం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు (సిఐటియు) జి.బేబీరాణి పిలుపునిచ్చారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జ్యూట్ మిల్ సెంటర్ నుంచి ఓవర్ బ్రిడ్జి, ఫైర్ స్టేషన్ సెంటర్, జిల్లా పరిషత్ ఆఫీసు మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షులు రజని అధ్యక్షత వహించారు. ధర్నాలో బేబీరాణి మాట్లాడుతూ ఏడు రోజులుగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంగా, నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్‌వాడీల కేంద్రాల తాళాలు, తలుపులు బద్దలు కొడుతూ ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తోందని దుయ్యబట్టారు. సమస్యలు పరిష్కరించి వారి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని కోరారు. సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని ప్రశ్నిస్తున్న వారిని బెదిరించడం సిగ్గు చేటన్నారు. చివరకు మాటతప్పి, మడమ తిప్పిన ఘనత జగన్ నిలిచారన్నారు. అంగన్‌వాడీల ఐక్యతను చూసి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక అంగన్‌వాడీలను తనిఖీల పేర్లతో వేధించడం దారుణమన్నారు. రాజకీయ వేధింపులు పెరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే రూ.వెయ్యి అదనంగా జీతం ఇస్తామని చెప్పి నేడు మోసగించారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, ఫేస్‌యాప్‌ను రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పి.హైమావతి, స్వప్న, భవాని, తిరుపతమ్మ, చెల్లమ్మ, స్వర్ణకుమారి, బేబీ మీనా, రత్నం, జయసుధ, రామలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు బి.సోమయ్య, వి.సాయిబాబు, జై.గోపి, బి.జగన్నాథం పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం:అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఎఐటియుసి నాయకులు బుచ్చిబాబు

ఏలూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబీరాణి

ఐఎఫ్‌టియు నాయకులు రామ్మోహన్‌రావు సిపిఎం మండల కార్యదర్శి ఎంజీవర్తనం, సిఐటియు జిల్లా కార్యదర్శులు ఎం.నాగమణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె ఏడో రోజు సిఐటియు ఆధ్వర్యంలో పది మండలాల అంగన్‌వాడీలు స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసనదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జి.విమల అధ్యక్షతవహించారు. తొలుత స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నుండి బోసుబొమ్మ సెంటర్ వరకూ భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ సుభాషిణి, పటాన్ మస్తాన్, పసల సూర్యారావు, ఎఐటియుసి నాయకులు రాజు, పిఎల్ఎస్.కుమారి తులసి, పుష్పరాణి, లక్ష్మీదేవి, కె.మారమ్మ, కె.ఆకాశం, శిరోమణి, షేక్ సుభాషిణి పాల్గొన్నారు.

చింతలపూడి : అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టడం సరైన పద్ధతి కాదని సిఐటియు మండల

జంగారెడ్డిగూడెంలో..

అధ్యక్షులు నత్తా వెంకటేశ్వరావు విమర్శించారు. స్థానిక ఫైర్ స్టేషన్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఏడో రోజుకు చేరింది.

నూజివీడు : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన ధర్నా ఏడో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల యూనియన్ జిల్లా నాయకులు కె.విజయలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, సిఐటియు నాయకులు ఎన్ఆర్ హనుమాన్లు, ఆర్‌విఎస్.నారాయణ, అంగన్‌వాడీ

కళ్లు, చెవులు, నోరు మూసుకుని నిరసన

పోలవరం : మండలంలోని అంగన్‌వాడీలు వినూత్న నిరసన తెలిపారు. స్థానిక సమ్మె శిబిరం వద్ద కళ్లు, చెవులు, నోరు మూసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, హైమావతి, సీత, గుత్తుల విజయ, కుబ్రా, జుబేదా పాల్గొన్నారు.

వర్కర్స్ యూనియన్ నాయకులు రాజకుమారి, ఆదిలక్ష్మి, విజయ, ప్రమీల, జ్యోతి, పద్మ, పుల్లమ్మ, విజయలక్ష్మి, అన్నమ్మ, రూప, విద్యావతి, కనకదుర్గ పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలోని అంగన్‌వాడీలంతా ఏలూరులోని కలెక్టరేట్ వద్ద జరుగుతున్న సమ్మె శిబిరానికి తరలివెళ్లారు. సిఐటియు మండల కార్యదర్శి జుజ్జువ మహేష్, అంగన్‌వాడీల సంఘం నాయకులు షేక్ ఆబిదా బేగం, జక్కంశెట్టి మేనకలక్ష్మి, కొప్పినీడి రమాదేవి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : అంగన్‌వాడీల సమ్మె ఏడో రోజు యథావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడిలో మండలంలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, ప్రాజెక్ట్ అధ్యక్షులు శివ దత్తకుమారి, జె.నాగదేవి, పి.పద్మ, ఆడప నాగజ్యోతి, సిహెచ్.సునీత రాయల్, కె.మాధవి, పి.భాగ్యలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, మంగ, శ్రీదేవి, నూర్జహాన్ పాల్గొన్నారు.

కేంద్రాల తాళాలు బద్దలు

అడ్డుకున్న అంగన్‌వాడీలు - వాగ్వివాదం

చింతలపూడి : చింతలపూడి పట్టణంలోని సుప్రీంపేట, ఫంటావారిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గుణపాలతో అధికారులు పగులకొట్టారు. దీంతో ఆయా అంగన్‌వాడీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సమయంలో అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడటంపై గ్రామస్తులు, అంగన్‌వాడీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ ప్రాజెక్ట్ సెక్రటరీ టి,మణిక్యం మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో తాళాలు పగులకొట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. అధికారులను నిలదీసే ప్రయత్నం చేయగా విఆర్ఒలు బెదిరింపులకు పాల్పడ్డారు. తాళాలు పగలకొట్టమని ఎవరు చెప్పారో తెలపాలని డిమాండ్ చేయడంతో అంగన్‌వాడీలకు, అధికారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్‌వాడీల గోడు పట్టించుకోకుండా సుత్తి, గుణపంతో తాళాలను పగులకొట్టారు.

ఉంగుటూరు : మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను సోమవారం రాత్రి దౌర్జన్యంగా అధికారులు పగలకొట్టారు. దీన్ని ఉంగుటూరు సెక్టారు అంగన్‌వాడీ నాయకురాలు సుజాత తీవ్రంగా ఖండించారు. తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని తాము లేని సమయంలో రాత్రిళ్లు దొంగ చాటుగా వచ్చి తాళాలు పగలకొట్టడం దారుణమని విమర్శించారు. ఇందుకు తగినమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రభుత్వ భవనాలే కాకుండా అద్దె ఇంట్లో ఉంటున్న అంగన్‌వాడీ కేంద్రాల తాళా లను కూడా పగులకొట్టడంపై ఇంటి యజమానులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై మరింత న్యాయపోరాటం చేస్తామని అంగన్‌వాడీలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కైకలూరు ఎంఎల్ఎ డిఎన్ఆర్, కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఎస్‌పి మేరీ ప్రశాంతి

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ

జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు త్వరలో అందజేత

ఏటా రూ.25 లక్షల ఉచిత చికిత్స

ప్రజాశక్తి - ఏలూరు

ఆరోగ్యశ్రీలో చికిత్సల వ్యయపరిమితి రూ.25 లక్షలకు పెంచి మరింత మెరుగైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు ఈ కార్డులు అందిస్తామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం అందించడాన్ని, ప్రతిఇంటికీ వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించారు. ఏలూరు కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్సు హాలు నుంచి సిఎం జగన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జెడ్‌పి సిఇఒ కెవిఎస్.సుబ్బారావు, డిఎంహెచ్ఒ డాక్టర్ షర్మిష్ట, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ ఐ.రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ సేవలపై ప్రచురించిన అవగాహన కరపత్రాలను, ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిఇంటికీ వెళ్లి ఆయాకుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీ కింది ఉచితంగా వైద్యం పొందడం, ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలపై ఎఎన్ఎం, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, అవగాహన కల్పిస్తారన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ సేవలు పొందేవిధానంపై రూపొందించిన ప్రత్యేక యాప్‌తో పాటు కుటుంబంలో కనీసం ఒకవ్యక్తి దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష మొదటి విడత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. జనవరి నుంచి రెండో విడత కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. గ్రామం, పట్టణం, వార్డుల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డును అందిస్తారన్నారు. వీటిని ఆయా ప్రాంతాల్లో సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా కుటుంబాలకు పంపిణీ చేస్తామన్నారు. 18 నుంచి గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదల ఆరోగ్య భద్రతకు ఆరోగ్యశ్రీ ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లా జనాభాలో 90 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డులను అందించడం జరుగుతుందన్నారు. సుమారు 3257 చికిత్సలను, 2285 ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో పొందే సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన చెందకుండా ఆరోగ్యశ్రీ భరోసా కల్పిస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు వైద్య రంగంలో సిఎం జగన్ విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచిత అడ్మిషన్, డాక్టరు సంప్రదింపులు, నర్సింగ్ సేవలు, అవసరమైన ఆధునిక వైద్య పరీక్షలు, అవసరమైన ఉచితంగా మందులు అందించడమే కాకుండా ఆపరేషన్లు, శస్త్రచికిత్సలకు ఇంప్లాంట్లు, డిశ్చార్జి సమయంలో ఉచిత మందులు, తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్యం పొంది డిశ్చార్జి అయిన పిదప విశ్రాంతి సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు ఆరోగ్యశ్రీ ఆసర పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

నేవీ ఆయుధ డిపోను ఐక్యంగా తిప్పికొట్టాలి

సిపిఎం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దుపోకడ నిర్ణయాలతో వంకవారిగూడెం ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటును ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి గిరిజనులకు సూచించారు. సిపిఎం నాయకులతో కలిసి డిపో ఏర్పాటు చేయనున్న గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలతో డిపో ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనైనా డిపోను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి స్థానిక రెవెన్యూ అధికారులు కూడా ఏమి తెలియనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వంకవారిగూడెం పంచాయతీలోని ఐదు గ్రామాల్లోకి ఎవరైనా సర్వేల పేరుతో భూములు లాక్కొనేందుకు వస్తుంటారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో నేవి ఆయుధ డిపోను విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని గిరిజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, నాయకులు సిహెచ్.కొండలరావు, దావీదు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సదాశివరావు

20న మెడికల్ రిప్స్ సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి ఎత్తివేసి మందుల ధరలు తగ్గించాలని కోరుతూ మెడికల్ సేల్స్‌అండ్‌రిప్స్ ఈనెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎంఎ జిల్లా అధ్యక్షులు ఎంవి.సదాశివరావు పిలుపునిచ్చారు. సోమవారం మెడికల్ సేల్స్ అండ్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాద్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎంఎ అధ్యక్షులు ఎంవి.సదాశివరావు మాట్లాడుతూ మెడికల్ రిప్రజంటేటివ్స్ తలపెట్టిన సమ్మె వారి కోసమే కాకుండా, మొత్తం ప్రజలందరికీ ఉపయోగపడేలా డిమాండ్స్ ఉన్నాయని పేర్కొన్నారు. కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్‌కె.బాజీ, సిఐటియు జిల్లా కార్యదర్శి డివిఎన్‌విడి.ప్రసాద్, ఎఐటియుసి జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఐవి.సుధాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మందులపై జిఎస్‌టి వచ్చిందన్నారు. మందులు, వైద్య పరికరాలపై 12 శాతం నుండి 18 శాతం వరకు బిజెపి ప్రభుత్వం జిఎస్‌టి విధించిందన్నారు. ప్రజలపై మందుల భారం పడిందన్నారు. మందులు, వివిధ వ్యాక్సిన్లు, వైద్య పరికరాలపై జిఎస్‌టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్స్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976ని పునరుద్ధరించి అమలు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయ్‌కు చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. మందుల అమ్మకాలు గురించి మందుల మెడికల్ రిప్స్‌పై ఒత్తిడి చేయరాదన్నారు. 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు ప్రజానీకం మద్దతు తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు మోటార్ ట్రాన్స్‌పోర్ట్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గోపి, సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు, కార్యదర్శి వి.సాయిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్, జ్యూట్ యూనియన్ నాయకులు బి.జగన్నాథరావు, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, మెడికల్ రిప్స్ యూనియన్ ఏలూరు అధ్యక్షులు బివి.సత్యనారాయణ, కార్యదర్శి సిహెచ్.సీతయ్య కోశాధికారి పి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దుర్గారావు, వీరబాబు పాల్గొన్నారు.

స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ సిఇఒ కెవిఎస్.సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 343 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయాశాఖల వారీగా అందిన అర్జీలపై క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణచేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్, బియాండ్‌ఎస్ఎల్ఎ రీఓపెనింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతీ సోమవారం మండల టీం అర్జీల ఆడిట్‌పై చర్చించారు. స్పందన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

కలెక్టర్‌కు అందిన ఫిర్యాదులివే..

టి.నరసాపురం మండలం బొర్రంపాలెం, ముత్యాలమ్మపేటకు చెందిన ముంగర శ్రీను అర్జీనిస్తూ మత్స్యకార్మికుడైన తనకు చేపలు పట్టుకోవడానికి వలలు కొనుగోలుచేసేందుకు రూ.50 వేల రుణం అందించాలని కోరారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఉంగుటూరు మండలం బొమ్మిడికి చెందిన సిహెచ్.దుర్గాదేవి అర్జీనిస్తూ తన భర్త వేరే మహిళతో ఉంటూ తమ పిల్లలను, తనను, పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతున్నాడని ఈ విషయంలో తగు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఏలూరు డిఎస్‌పిని కలెక్టర్ ఆదేశించారు. కామవరపుకోట మండలం ఉప్పలపాడుకు చెందిన జె.సత్యనారాయణ అర్జీనిస్తూ తమ గ్రామంలో భూమిని కొంతమంది ఆక్రమించి తమ భూమిలోకి రానివ్వడం లేదని ఈ విషయంపై తగు పరిశీలన చేసి తమ భూమి తమకు ఇప్పించాలని కోరారు. ఉంగుటూరు మండలం వెంకటకృష్ణాపురానికి చెందిన పి.సుబ్బారావు అర్జీనిస్తూ గ్రామంలో ఉన్న తమ కులపెద్దలు తమకు రావాల్సిన పంటసాగు భాగం ఇవ్వకుండా వారే పంచుకున్నారన్నారు. ఆ భూమి కొల్లేరు భూమి అయినందున దానిని సాగుచేయకుండా నిలుపుదల చేసి తమకు రావాల్సిన భాగాన్ని ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి : డిఎస్‌పి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలవరం డిఎస్‌పి జి.రత్నరాజు తెలిపారు. నూతనంగా పోలవరం డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సోమవారం జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ ఆవరణలో పరిసరాలను పరిశీలించారు. అనంతరం పెడింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టిపెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. సరిహద్దు మండలం కావడంతో మద్యం అక్రమరవాణా, గంజాయి, గుట్కా, ఇసుక వంటివి రాష్ట్రం దాటకుండా గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ బి.వెంకటేశ్వరావు, ఎస్ఐ వి.చంద్రశేఖర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి రత్నరాజు

తహశీల్దార్ సుబ్బారావుకు వినతిని అందిస్తున్న నాయకులు

పేదలకు భూములు పంచాలని వ్యకాస ధర్నా

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని రామమ్మగూడెం, అల్లూరి సీతారామరాజునగర్ వాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ జెవి.సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని కృష్ణాపురం మెట్టలో సర్వే నెంబర్ 85/2లో ఉన్న 6.61 ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలన్నారు. మండలంలో అసైన్డ్ భూములకు సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎసైన్డ్ చట్టప్రకారం ఆక్రమణలు తొలగించాలని అర్హులైన పేదలకు హక్కు పత్రాలు మంజూరు చేయాలన్నారు. భూమిలేని పేదలకు భూములు పంచాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మండలంలోని గిరిజనులు, నాయకులు, అన్ని వర్గాల్లో పేదలను గుర్తించి భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న గిరిజనులకు హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అనుమోలు మురళీ, మడకం సుధారాణి, వగ్గాల లక్ష్మి, మడకం కుమారి, బరగడ కుమారి ఉన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఓటర్ల జాబితా తయారీలో అధికారులు నిర్లక్ష్యవైఖరిని అవలంభించకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా రోల్ అబ్జర్వర్, ఎపి కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యులు బి.శ్రీధర్ అన్నారు. సోమవారం ఆయన నూజివీడ్ సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌తో కలిసి ఆగిరిపల్లి, అడవినెక్కలం గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

ప్రొటీన్ పౌడర్ డబ్బాల పంపిణీ అభినందనీయం

ప్రజాశక్తి - చింతలపూడి

మానవత ఆధ్వర్యంలో ప్రొటీన్ పౌడర్ డబ్బాలు పంపిణీ చేయటం అభినందనీయమని హస్పటల్ సూపరిడెంట్ హఫిజా బేగం అన్నారు. చింతలపూడి పట్టణంలో సోమవారం ప్రభుత్వ హస్పిటల్ వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులై అనారోగ్యంతో ఉన్న వారికి ప్రొటీన్ పౌడర్ డబ్బాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చింతలపూడి మండల గౌరవాధ్యక్షులు డాక్టర్ అన్నవరపు సత్యనారాయణ, ఛైర్మన్ ఆర్నెపల్లి అప్పారావు, అధ్యక్షులు పుల్లూరి సోమశేఖరాచార్యులు, కార్యదర్శి అన్నవరపు రాజారావు, కన్వీనర్ కాండ్రేగుల నాగ చిన్నరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సురేంద్ర పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఏలియా

ప్రజాశక్తి - చింతలపూడి

రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ కార్యదర్శిగా వైసిపికి చెందిన కటూరి ఏలియాను నియమించారు. ఈ సందర్భంగా కటూరి ఏలియా ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎంఎల్ఎ విఆర్.ఎలీజాకు కృతజ్ఞతలు తెలిపారు. ఏలియా అదేవిధంగా ఏలూరు ఎంఎల్ఎ ఆళ్ల నానికి కృతజ్ఞతలు తెలిపారు.


జయప్రదను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

మాజీ సర్పంచి జయప్రదకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చాట్రాయి

టిడిపి మాజీ సర్పంచి జయప్రద కుమారుడు కాంతారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమెకు నూజివీడు ఎంఎసి మాజీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. సోమవారం మధ్యాహ్నం చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో నివాసానికి వెళ్లిన కాపా కుటుంబ సభ్యులను ఓదార్చారు. మేము మీకు అండగా వుంటామని జయప్రదకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి ప్రత్యర్థులకు నిలయమైన పోతనపల్లి గ్రామంలో అవిశ్రాంత పోరాటం చేసిన యోధురాలు జయప్రద అని కొనియాడారు. చిన్న వయసులో కొడుకు కాంతారావు చనిపోవడం తీరని లోటు అన్నారు. గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, రావిచెర్ల మాజీ ఎంపిటిసి లావు ప్రసాదరావు, సూరేపల్లి నాయకులు మల్లిబాబు, చాట్రాయి మండల టిడిపి కార్యదర్శి కంచర్ల, హనుమంతరావు, ఎలికే వెంకటేశ్వరరావు, కొసరాజు, అబ్దుల్ చౌదరి పాల్గొన్నారు.

సుబ్బారావు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

సిపిఐ గవరవరం శాఖా కార్యదర్శి చిడిపి సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గవరవరం గ్రామంలో సుబ్బారావు కుటుంబ సభ్యులను సోమవారం సిపిఐ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గవరవరం శాఖా కార్యదర్శిగా సిపిఐకి సుబ్బారావు అనేక సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, మిరియాల రెడ్డియ్య, ఇళ్ల నరసయ్య పాల్గొన్నారు.

రూ.25 లక్షలకు పెంపు అభినందనీయం

ప్రజాశక్తి - ముసునూరు

వైద్య, ఆరోగ్య రంగంలో నూతన నాంది పలికిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ముసునూరు మండల వైస్ ఎంపిపి కోటగిరి రాజా నాయన, లోపూడి సర్పంచి పేరంకృష్ణులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లోపూడి గ్రామ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచినందుకు వైసిపి కార్యకర్తలు, నాయకులు విజయోత్సవం జరుపుకున్నారు.

విద్యుత్ ఆదా చేయాలి : ఎఇ

ప్రజాశక్తి - భీమడోలు

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఆదా పాటించాలని ట్రాన్స్కో భీమడోలు ఎఇ రామస్వామి కోరారు. ట్రాన్స్కో మండల పరిధిలో ఎడిఇ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యుత్ ఆదాకు సహకరించాలని కోరుతూ బుర్రకథ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్కో ఎఇ ఆధ్వర్యంలో బుర్రకథ బృందం గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులకు పొదుపు చర్యల గురించి వివరిస్తూ విద్యుత్ సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని భీమడోలు, యం.నాగులపల్లి, ద్వారకాతిరుమల విద్యుత్ ఉపకేంద్రాలకు చెందిన జెఇలు సిద్ధికి, సత్యనారాయణతో పాటు ఎల్ఐలు అప్పన్న, నాగేశ్వరరావు, బాలు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వేర్వేరు వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ క్రాంతికిరణ్ తెలిపారు. మండలంలోని తాటియాకులగూడెం ఎస్ఇబి అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రం వద్ద ఆదివారం అర్ధరాత్రి సమయంలో వాహనాల తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రకు వేర్వేరుగా తరలివస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 12 మద్యం బాటిళ్లను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుకున్న మద్యాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను, ఒక ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని జంగారెడ్డిగూడెం ఎస్ఇబి స్టేషన్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది ప్రవీణ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఆగిరిపల్లి: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలైన సంఘటన మండల కేంద్రమైన ఆగిరిపల్లి దళితవాడ సమీపంలో నెలకొంది. వివరాలిలా ఉన్నాయి.. ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు మండలం, కంభంపాడుకు చెందిన దొడ్డ సుందరయ్య(30) విజయవాడ వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆగిరిపల్లి దళితవాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిందపడిన సుందరయ్య శరీరంపై కారు దూసుకెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని నూజివీడు సిఐ బాల సురేష్‌బాబు, ఆగిరిపల్లి ఎస్ఐ చంటిబాబుతో కలిసి పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ బోల్తా

ప్రజాశక్తి - టి.నరసాపురం

అదుపుతప్పి వేరుశనగ కాయల లోడు లారీ విద్యుత్ స్తంభంపై పడిన సంఘటన మండలంలోని బండివారిగూడెం గ్రామం సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. జీలుగుమిల్లి మండలం నుంచి లక్ష్మీపురం మీదుగా మండలంలోని బండివారిగూడెం మీదుగా చింతలపూడికి వేరుశనగ కాయల లోడుతో లారీ వెళుతున్న క్రమంలో బండివారిగూడెం సమీపంలో రోడ్డు అధ్వానంగా ఉండడంతో అదుపు తప్పి తిరగబడింది. లారీ బోల్తా పడి తృటిలో ప్రమాదం తప్పింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

మండలాభివృద్ధికి మేట్లు సహకరించాలి

శిక్షణా తరగతుల్లో జెడ్‌పిటిసి భవానీరంగ

ప్రజాశక్తి - భీమడోలు

ఉపాధి హామీ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తిచేసి మండలం అభివృద్ధి పథం వైపు పయనించేందుకు సహకరించాలని ఉపాధి హామీ చట్టం మేట్లను భీమడోలు జెడ్‌పిటిసి తుమ్మగుంట భవానీరంగా కోరారు. భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉపాధి హామీ చట్టం మేట్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను జెడ్‌పిటిసి సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల స్థాయిలో దశలవారీగా మూడు రోజుల పాటు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపాధి హామీ చట్టం ఏలూరు సెక్టార్ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ జి.సుధాకర్ మాట్లాడుతూ వివిధ శాఖలు ఉపాధి హామీ చట్టం సహాయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు మేట్లు సహకరించాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఇ-శ్రమ కార్యక్రమాన్ని ఉపాధి హామీ కూలీలు అందరికీ అమలు చేస్తున్నామన్నారు. దీనివల్ల పని సమయంలో ఉపాధి హామీ కూలీలు గాయపడిన లేదా చనిపోయిన రక్షణ ఉంటుందన్నారు. ఇదేవిధంగా వీరందరినీ ప్రధానమంత్రి బీమా సురక్ష పథకంలో నమోదు చేసేందుకు సహకరిస్తున్నామన్నారు. ఇప్పటికే మండల పరిధిలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టవలసిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించామని, వీటిని చేపట్టేందుకు అంచనాలను వేసే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వానల కారణంగా తడిచిన ధాన్యాన్ని రక్షించే క్రమంలో ఉపాధి హామీ కూలీలు తమ సేవలను అందించారన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందిన మేట్లు పనుల నిర్వహణలో అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైల్వే శాఖకు సైతం వారి విజ్ఞప్తి మేరకు ఇబ్బందిగా ఉన్న మురికి కాలువలలో పూడిక తీసే కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. భీమడోలు ఎపిఒ కె.పద్మ మాట్లాడుతూ మండల పరిధిలో ఇంతవరకు 13 వేల జాబ్ కార్డులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిఒలు సిహెచ్.మల్లేశ్వరరావు, పి.కిషోర్‌తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ శిక్షణా తరగతులను నిర్వహించారు.

శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడుతున్న భీమడోలు జెడ్‌పిటిసి సభ్యులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని సుబ్బంపేట ఎంపీపీ పాఠశాల, గరుడపక్షి నగర్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అందజేశారు. ఈ సందర్భంగా డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమృతల రంగా మాట్లాడుతూ సంఘ గౌరవాధ్యక్షులు నేలపోలు ప్రభాకర్ రావు విజ్ఞప్తి మేరకు సుబ్బంపేట ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎన్టీఆర్ నగర్ జీసస్ క్రీస్ట్ మినిస్ట్రీ పాస్టర్ ఎన్.మోజేష్, గరుడపక్షి నగర్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు విజయవాడ బేతెల్ మినిస్ట్రీస్ పాస్టర్ జయకుమార్ బాబు ఆర్థిక సహకారంతో నూతన దుస్తులు అందించినట్లు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగించడంలో భాగస్వాములు అవుతున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుడ పక్షి నగర్ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, సుబ్బంపేట ఎంపీపీ పాఠశాల తల్లిదండ్రులు, కమిటీ ఛైర్మన్ నసీమ, డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి పటాన్ బాజీ, సభ్యులు ఇమ్మంది శ్రీనివాస్, ఎల్.శ్రీనివాస్ పాల్గొన్నారు.


నూతన దుస్తులు అందుకున్న విద్యార్థులు

ప్రహరీ నిర్మించరా?

పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు బి.వినోద్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పడిపోయిన ప్రహరీ గోడను స్థానిక ఎంఎల్ఎ, ఎంఆర్ఒ, ఐటిడిఎ అధికారులు పిఒ, డిడిలు సందర్శించి వెళ్లి 15 రోజులైనప్పటికీ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం లేదని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు బి.వినోద్ తెలిపారు. పిడిఎస్‌యు ఆధ్వర్యంలో మండలంలోని రాజానగరం ప్రభుత్వ గిరిజన, ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహంలో పడి ఉన్న ప్రహరీ గోడను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్‌కు వసతి గృహ ప్రహరి గోడ కుప్పకూలి పడిపోయింది అన్నారు. గిరిజన విద్యార్థుల పట్ల అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో రక్షణ లేక విద్యార్థులు భయాందోళనకు గురవుతూ హాస్టల్లో జీవిస్తున్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రహరీ గోడను తొలగించి ఎత్తైన ప్రహరీ గోడను నిర్మించాలని, ముల్లకంచెలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ఎస్.రాము, జి.తేజ పాల్గొన్నారు.

డ్రైయినేజీని పునరుద్ధరించాలి

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షులు టి.అప్పారావు

ప్రజాశక్తి - మండవల్లి

అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీని పునరుద్ధరించి గ్రామస్తులు వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షులు టి.అప్పారావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ రాజకుమార్, ఎంపిడిఒ వెంకటరమణకు వినతిని అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండవల్లి ప్రధాన సెంటర్ నుంచి ఇంగిలిపాక వెళ్లే రహదారి వద్ద డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు పోయే దారిలేక భరించలేని దుర్వాసన వెదజల్లడం ద్వారా రహదారిపై ముక్కు మూయకుండా నిలవలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. అంతేకాకుండా వర్షాలు కురిసినప్పుడు ఆ మురుగునీరు నివాసాలకు చేరుకుని గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడా కూడా డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. దోమలు వ్యాప్తి చెంది రాత్రి వేళల్లో కంటి మీద కునుకు లేకుండా ప్రత్యక్ష నరకాన్ని చవిచూడంతో పాటు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. వ్యాధులు ప్రబలకుండా కాపాడాలని పంచాయతీ పాలకవర్గాన్ని, సచివాలయం సిబ్బందిని గ్రామ సభలో కోరినప్పటికీ నేటి వరకు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రమైన మండవల్లిలో రోడ్లకు ఇరువైపులా డ్రెయినేజీలు ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని, వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు రామచంద్రరావు పాల్గొన్నారు.

మా దీక్షలు కనపడట్లేదా?

గిరిజన సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

భూ సమస్యను పరిష్కరించాలని ఎనిమిది రోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికీ ఐటిడిఎ అధికారుల కళ్లకు కనిపించడం లేదని గిరిజన సంఘం జిల్లా నాయకులు తెల్లం రామకృష్ణ తెలిపారు. మర్లగూడెంలో భూ సమస్యను పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎనిమదవ రోజుకి చేరుకున్నాయి. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గిరిజనేతర భూస్వాములకు తొత్తులుగా రెవెన్యూ అధికారులు మారారని, 25 ఏళ్ల నుంచి వ్యవసాయం చేస్తున్న భూమిని దగ్గరుండి అప్పగించడం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం రెవెన్యూ అధికారుల దగ్గరుండి చేస్తున్నారని విమర్శించారు. ఆ భూములను నమ్ముకుని జీవించే గిరిజనులు సెంటు భూమి లేకుండా చేశారని, ఇప్పటికైనా ఐటిడిఎ అధికారులు వెంటనే స్పందించి సత్వరమే రికార్డు వెరిఫికేషన్ చేసి గిరిజనులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, దుర్గారావు, శ్రీదేవి, రోజా ఉన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెల్పుతున్న నాయకులు

ఏకకాలంలో పద్యాలు ఆలపిస్తున్న విద్యార్థులు

ప్రతిభా స్కూల్లో శతక పద్యార్చన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, 100 తెలుగు సంఘాల సమన్వయంతో చిగురుమళ్ల శ్రీనివాస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అమ్మ, నాన్న, గురువు, శతక పద్యార్చనలో భాగంగా స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తెలుగు పద్యాలను ఏకకాలంలో ఆలపించారని ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజా రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమం ప్రపంచ సాహిత్య చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా వుంటుందని ఆమె తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులతో ఈనెల 18 ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పద్యార్చనలో ప్రతిభ విద్యార్థులు పాలు పంచుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ డైరెక్టర్స్ కెవిఎస్.సత్యనారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక ఆనందదాయకం

ప్రజాశక్తి - ముసునూరు

విద్యార్థుల్లో ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు కౌశల్-2023 ఆటల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక కావడం ఆనందదాయకంగా ఉందని రమణక్కపేట జెడ్‌పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పివిఎస్.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు జిల్లా కేంద్రంలో ఈనెల 20వ తేదీన జిల్లా స్థాయిలో జరగనున్న ఆటల పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయుల కృషి, పట్టుదలతో ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని ఆ విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

షష్టి ఉత్సవాలకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని కోరుకొల్లు, వెంకటాపురం, పెదలంక ఆలయాల్లో షష్టి మహోత్సవాలకు భక్తులు పోటెత్తారు. కైకలూరు నియోజకవర్గ ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు దంపతులు పెదలంకలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి 68వ వార్షిక షష్టి మహోత్సవాల్లో పాల్గొన్నారు. షష్టి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఇఒ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ కొల్లాటి సత్యన్నారాయణ, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఐనాల బ్రహ్మాజీ, ఆలయ ఛైర్మన్ అయినాల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ఉంగుటూరు : కైకరంలో నాగమ్మ ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి తిరునాళ్ల తొలిరోజు భక్తులు, యాత్రికులు, సందర్శకులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి మొదలైంది. పరిసర గ్రామాలతో పాటు ఇతర జిల్లాలల నుంచి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో జనాలు రావడంతో ట్రాఫిక్‌ను పోలీసుల సాయంతో నియంత్రించారు. ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు దర్శించుకున్నారు. ఏలూరు డిఎస్‌పి, నిడమర్రు సీఐ, పలువురు పోలీసు అధికారులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కైకరంలో షష్టి తిరునాళ్లకు వచ్చిన భక్తులు, యాత్రికులు, సందర్శకులకు జనసేన ఉగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధర్మరాజు ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు. స్థానిక జనసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరాజు నాగమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఉపాలయమైన చెరువు విధిలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలిదిండి : పెదలంకలో బారులు తీరిన భక్తులు

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

జగనన్న శారద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు పాస్టర్లు పేర్కొన్నారు. మండలంలోని పెయ్యేరు వైఎస్ఆర్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి నిర్వహించి, పేద మహిళలకు 300 చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న శారద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తిరువీధుల శారద మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా పలు గ్రామాల్లో లక్ష చీరలు పంపిణీ చేస్తామన్నారు. కైకలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్క గ్రామంలోనూ ప్రతి ఒక కుటుంబానికి జగనన్న బాటలో ప్రజా సేవకు సహకరిస్తానన్నారు. చదువుతోపాటు సామాజిక సేవా ధృక్పథంతో జగనన్న శారదా చారిటబుల్ ట్రస్ట్ స్థాపించానని, ట్రస్టు ద్వారా నియోజకవర్గం లోని ప్రతి గడపలోను జగనన్న ఇచ్చిన ప్రజాసంక్షేమం కోసం అందించిన అభివృద్ధి ఫలాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, జగనన్న ఆశయ సాధన కోసం ప్రజలకు తెలియపరుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కుల మత రాజకీయాలకతీతంగా జగనన్న కోసం జగనన్న విజయం కోసం నా జీవితం ఉన్నంత వరకు నిరుపేద నిసహాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నావంతుగా సహాయం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న శారద

అనాథలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చలి దుప్పట్లు పంపిణీ చేయడం హర్షనీయమని వైసిపి పట్టణ అధ్యక్షులు చిటికెన అచ్చిరాజులు తెలిపారు. సోమవారం రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ పాస్టర్ జోసెఫ్ చిక్కాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వికలాంగులు, అనాథలకు చలి దుప్పట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైసిపి పట్టణ అధ్యక్షులు చిటికెన అచ్చిరాజులు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మనోహర్ జేమ్స్ ఆర్థిక సహాయంతో చలి దుప్పట్లు 500 మందికి పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గూడపాటి రాధాకృష్ణ, టి.సుబ్బారెడ్డి, కౌన్సిలర్ ఎల్.వెంకటేశ్వరరావు, స్థానికులు ఎస్.రవి పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, సంగులవారి వీధి, తణుకు, డోర్ నెం. 25-9-2 కు చెందిన కలిశెట్టి శ్రీనివాస్, S/o. (లేటు) అప్పలనాయుడు అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం. 3882/2011 ఉండ్రాజవరం నుండి వడ్లూరు వెళ్ళుచుండగా దారిలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కలిశెట్టి శ్రీనివాస్
S/o. అప్పలనాయుడు (లేటు)
డోర్ నెం. 25-9-2, సంగులవారి వీధి,
తణుకు, పశ్చిమగోదావరి జిల్లా
సెల్: 95053 53333

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, దెందులూరు మండలం, కొవ్వలి గ్రామ కాపురస్తులు చంపాటి నరశింహరాజు గారి కుమారుడు చంపాటి రామరాజు అను నాకు గల ఆర్.ఎస్. నెం. 188లో గల 61.11 చదరపు గజాలు గల వట్లూరు స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు 8328/2014 మరియు 1230/2009 అను ఈ రెండు దస్తావేజులు ది. 12-12-2023వ తేదీన కొవ్వలి నుండి ఏలూరు వెళుతుండగా దస్తావేజులు కలిగిన కవర్ సత్రంపాడు మార్గం మధ్యలో పడిపోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చంపాటి రామరాజు
కొవ్వలి గ్రామం, ఏలూరు జిల్లా
పిన్: 534007
సెల్: 9866294428

దస్తావేజులు పోయినవి

మా క్లయింటుకు కొమరవరం (వి), తణుకు (మం)లో R.S. No. 5/2, 5/5 లో చ॥గ॥ 103.88లో వున్న ఆర్.సి.సి. బిల్డింగ్ డో.నెం. 8-14/1, తణుకు S.R.O. లో కాబడిన డాక్యుమెంటు యొక్క లింకు డాక్యుమెంటు Sale Deed Doc. No. 1794/2019, dated: 08-03-2019, వేల్పూరు గ్రామంలో గల జిరాక్స్ తీసుకుని వస్తుండగా 09-10-2023వ తేదీన పడిపోయినది. ఎంత వెతికినా కనిపించి యుండలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియచేయగలరు.

క్లయింటు అడ్రసు:
ఆకుల కృష్ణకిషోర్, S/o. సత్యనారాయణ, R/o. డో.నెం. 24-188/1, ఎన్.టి.ఆర్.కాలనీ, వేల్పూరు, తణుకు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా
సెల్: 77023 11197

PUBLIC NOTICE

This Public notice is given on the instructions of my client Akula Krishna Kishore S/o Satyanarayana. R/o D.No. 24- 188/1, NTR Colony, Velpur, Tanuku Mandal, West Godavari Dist.,

That my client having an RCC Building in extent of Sq. 103.88 Yards in R.S. No. 5/2 & 5/5 of Komaravaram (V), Tanuku (M). There is a link document i.e., Regd. Sale deed executed on 08- 03-2019 and registered as Doc. No. 1794/2019 at Tanuku S.R.O. which was lost by my client while he was traveling in Velpuru Village to obtain Xerox copy on 09-10-2023. Therefore this public notice is issued to all that anybody was in possession of the said Original document they shall come forward with documentary proof withi 7 days from the date of this notice to undersigned, else of shall be deemed that there are no claims (or) objections over the scheduled property and the transactions will be proceeded with.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem, W.G.Dt.,
Cell: 77023 11197

మహారాజశ్రీ కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 116/2021

Between:
భట్రాజు రవికుమార్ -వాది
AND
1. కొయనాని పద్మావతి
2. మరడా శ్యామ్ సునీత, W/o. వెంకట అప్పారావు, 46 సం॥లు, గృహిణి, అల్లూరు, ముదినేపల్లి మండలం. -ప్రతివాదులు

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మరడా శ్యామ్ సునీత, W/o. వెంకట అప్పారావు అను వారికి దావా సమన్లు అమలు కొరకు **ది. 04-01-2024 వాయిదా అయియున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టులో వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకో వలయును. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 04-01-2024
కైకలూరు
12-12-2023

M.SATYANARAYANA RAJU
Advocate, Kaikalur-521333
Cell: 9440103025